## బీఆర్ఎస్ అభ్యర్థి ప్రవీణ్‌కుమార్‌ను గెలిపిద్దాం

ప్రవీణ్‌కుకుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ఉప్పల వెంకటేశ్

● జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్

వెల్దండ, మార్చి 20 : నాగర్‌కర్నూల్ బీ ఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మాజీ మిషన్‌భగీరథ వైస్‌చైర్మ న్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అన్నారు. బుధవారం ఆయన హైదరాబాద్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, ఇటీవల బీఆర్ఎస్ అ ధినేత కేసీఆర్ సమక్షంలో పార్టీలో కలిసిన సందర్భంగా బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వెల్దండలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మాజీ పోలీస్ అధికారి ఆర్ఎస్‌ప్రవీణ్‌కుమార్‌ను ఎంపీగా భారీమెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

## చెత్తబుట్టలకు రూ.80వేలు వితరణ

మున్సిపల్ కమిషనర్‌కు చెక్కు అందజేస్తున్న అశాదీప్‌రెడ్డి

కల్వకుర్తి, మార్చి 20 : కల్వకుర్తి మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా దుకాణదారులు చెత్తను వేసేందుకు చెత్తబుట్టల కొనుగోలు కోసం ఆశాదీప్‌రెడ్డి రూ.80 వేలు మున్సిపాలిటీకి అందజేశారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో చెక్కును మున్సిపల్ కమిషనర్ అశ్రిత్‌కుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం, వైస్‌చైర్మన్ షాహెద్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్నికలపై ప్రజాప్రతినిధులకు అవగాహన

ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో

కల్వకుర్తి రూరల్, మార్చి 20 : పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీను ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి, అమలుతీరు, పాటించాల్సిన అంశాలపై ఆర్‌వో అవగాహన కల్పించారు. 80ఏండ్లు నిండిన వారు ఫామ్12డీ దరఖాస్తు చేసుకున్న వారికి ఇంటి వద్ద నుంచి ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తునట్లు తెలిపారు. ఏప్రిల్ 15 నాటికి 18ఏండ్లు నిండి ఓటుహక్కు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఓటువేసే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం

విద్యార్థులతో ఉపాధ్యాయులు

పెద్దకొత్తపల్లి,మార్చి 20: మండలంలోని కొత్తయాపట్లలో ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్‌ంలక్ష్మి, ఉపాధ్యాయులు వున్నారు.

## ఎంపీటీసీలకు గుర్తింపు కార్డులు

ఎంపీటీసీలకు గుర్తింపు కార్డులు అందజేస్తున్న ఎంపీడీవో ప్రసన్నకుమారి

పెంట్లవెల్లి, మార్చి20: రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న ఎమ్మెల్సీ ఉపఎన్నికల సందర్భంగా ఆరుగురు ఎంపీటీసీలకు బుధవారం ఎంపీడీవో కా ర్యాలయంలో ఎంపీడీవోప్రసన్నకుమారి గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమామహేశ్వరి, వైస్ఎం పీపీభీంరెడ్డి, ఎంపీవో భరత్, సింగిల్‌విండో చైర్మన్ విజయరామారావు, ఎంపీటీసీలు ఈశ్వరికుమారి, సుమలత, వెంకటేశ్వర్లు ఉన్నారు.

## కంకరరోడ్డు.. వాహనదారుల బేజారు..

● కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ఆగిన పనులు

చారకొండ, మార్చి 20 : మండలంలోని జూపల్లి నుంచి నెమలిగుట్టతండా వరకు బీఆర్ఎస్ హయాంలో బీటీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. కాంట్రాక్టర్ రోడ్డుపై కంకర వేసి పనులు అసంపూర్తిగా చేసి మధ్యలో నిలిపివేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తండావాసులు అత్యవసర పరిస్థితిలో రాత్రి సమయంలో వెళ్లాలంటే నరకయాతన అనుభవిస్తున్నారు. కనీసం కంకర వేయడంతో కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని దుస్థితి ఏర్పడింది. తండా యువకులు ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి దృష్టికి తీసుకెళ్లినా ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు, అధికారులు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరుతున్నారు.

నిలిచిపోయిన జూపల్లి-నెమలిగుట్టతండా రోడ్డు పనులు

# విద్యావ్యవస్థపై విస్తృత చర్చ అవసరం

సెమినార్‌లో ప్రసంగిస్తున్న పీయూ వైస్‌చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్

● నూతన విద్యావిధానంపై కల్వకుర్తిలో సెమినార్ ప్రారంభం

● ప్రారంభించిన పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ లక్ష్మీకాంత్ రాథోడ్

కల్వకుర్తి, మార్చి 20 : విద్యావ్యవస్థ మరింత బలోపేతానికి విస్తృత స్థాయి చర్చ అవసరమని పాలమూరు యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎల్‌బీ లక్ష్మీకాంత్‌రాథోడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన విద్యావిధానంపై రెండురోజుల పాటు నిర్వహించనున్న సెమినార్‌ను బుధవారం వైస్‌చాన్స్‌లర్ ప్రారంభించారు. నూతన విద్యావిధానం అమలుచేసే ఉద్దేశంతో నిర్వహిస్తున్న చర్చలో విద్యావేత్తలు, విద్యార్థులు విస్తృతంగా పాల్గొనాలని సూచించారు. ప్రస్తుత విద్యా విధానంలో ఉన్న మెరిట్, డీమెరిట్‌లతో పాటు నూతన విద్యా విధానంలో అమలుపరచనున్న పాఠ్య ప్రణాళిక మెరిట్, డీమెరిట్‌లపై సెమినార్‌లో విద్యార్థులను మమేకం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఒకే విద్యావిధానం అమల్లో భాగంగా నూతన విద్యా విధానం వల్ల చేకూరే లాభాలు, నష్టాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసేందుకే సెమినార్‌లు నిర్వహిస్తున్నారని చెప్పారు. కౌన్సిల్ తీర్మానం అమలు చేస్తే కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాస్కెట్‌బాల్ కోర్టు ఏర్పాటు చేసేందుకు రూ.25 లక్షలు మంజూరుకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అతిథులుగా హాజరైన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ అండ్ రీసెర్చ్, సౌతెర్న్ రీజినల్ సెంటర్(ఐసీఎస్ఎస్ఆర్-ఎస్ఆర్‌సీ) హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, మాజీ డైరెక్టర్ చెన్నబలవయ్యలు నూతన విద్యావిధానంపై అవగాహన కలిగించారు. 2020 నూతన విద్యావిధానం, సాధించాల్సిన లక్ష్యాలు, నూతన విద్యావిధానంపై ప్రపంచీకరణ ప్రభావం, ఉన్నత చదువులలో నాయకత్వ లక్షణాలు, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమతుల్యత, లింగ సమానత్వం తదితర అంశాలపై వివరించారు. అంతకుముందు అతిథులకు విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు స్వాగతం పలికారు. విద్యార్థినులు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో అతిథులను అలరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సెమినార్ చైర్మన్ డాక్టర్ శర్వాణీ, వైస్ ప్రిన్సిపాల్ మల్లేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కూలీలతో ముచ్చటించిన మంత్రి జూపల్లి

● తాగునీటి సమస్యలపై మహిళల ఫిర్యాదు

కూలీలతో ముచ్చటిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్ రూరల్, మార్చి 20: రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం కొల్లాపూర్ పట్టణ శివారులో మార్నింగ్ వాక్ చేస్తూ సమీప పొలాల్లో పని చేస్తున్న కూలీలతో ముచ్చటించారు. కూలీ రేట్లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ పట్టణంలోని పలు కాలనీల్లో నల్లానీరు సరిగా రావడంలేదని చెప్పారు. దీంతో మంత్రి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు.

**మంత్రి జూపల్లికి వినతి**

పాలమూరు యూనివర్సిటీ విద్యార్థులు బుధవారం మంత్రి జూపల్లిని క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కొల్లాపూర్ పీజీ కళాశాలలో మెస్, అలాగే ప్లే గ్రౌండ్‌ను ఏర్పాటు చేయాలని వినతిలో కోరారు. కార్యక్రమంలో పీయూ జేఏసీ చైర్మన్ బత్తిని రాము, బీఆర్ఎస్వీ నాయకుడు డి. శేఖర్, బీసీ విద్యార్థి సంఘం నాయకులు భరత్ యాదవ్ తదితరులు ఉన్నారు.

# సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలి

మాట్లాడుతున్న అదనపు రెవెన్యూ కలెక్టర్ సీతారామారావు

● జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు

నాగర్‌కర్నూల్‌టౌన్, మార్చి 20: ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని అదనపు రెవెన్యూ కలెక్టర్ సీతారామారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలోని సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో అదనపు కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2020-21, 21-22 ఏండ్లకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సీఎంఆర్ బియ్యాన్ని తక్షణమే అప్పజెప్పాలని ఆదేశించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి సీఎంఆర్ బియ్యాన్ని 30 ఏప్రిల్ 2024లోగా ప్రభుత్వానికి అప్పజెప్పాలని, లేనిపక్షంలో మిల్లర్లపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి స్వామి, జిల్లా మేనేజర్‌తో పాటు రైస్‌మిల్లర్ల యజమానులు, తాసీల్దార్లు పాల్గొన్నారు.

## రేపటి నుంచి లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు

ఉప్పునుంతల, మార్చి 20 : మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 22నుంచి వారంపాటు నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ చైర్మన్ రాజల్‌రావు, ఈవో శ్రీనివాస్‌రావు తెలిపారు. 22న అంకురార్పణ, 23న ధ్వజారోహణం, 24న కల్యాణోత్సవం, 25న రథోత్సవం, రాత్రి సదుర్గు భక్తబృంద నాట్యమండలి వారిచే బాలనాగమ్మ నాటకప్రదర్శన, 26న దీపోత్సవం, రాత్రి కోలాటాల పోటీలు, 27న చక్రతీర్థం, ట్రాక్టర్ రివర్స్ పోటీలు, బైక్‌పోటీలు, 28న వృషభరాజులచే బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ముస్తాబైన మామిళ్లపల్లి దేవాలయం

# నిరంతర విద్యుత్ అందించాలి

ఉప్పునుంతల విద్యుత్ సబ్‌స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఎస్ఈ లీలావతి

● విద్యుత్ శాఖ జిల్లా ఎస్ఈ లీలావతి

ఉప్పునుంతల, మార్చి 20: ఎలాంటి సమస్య లేకుండా 24గంటల విద్యుత్‌ను అందించాలని విద్యుత్ శాఖ ఎస్ఈ లీలావతి అన్నారు. బుధవారం ఉప్పునుంతల సబ్‌స్టేషన్‌ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ కోతలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి 200 యూనిట్లు వినియోగిస్తున్న వారి నుంచి విద్యుత్ బిల్లులు వసూలు చేయకూడదన్నారు. 200 యూనిట్ల పైబడి విద్యుత్‌ను వినియోగిస్తున్న వారి నుంచి బిల్లులు వసూలు చేయాలన్నారు. ఇకనుంచి ఏఈ ద్వారా లేదా లైన్ ఇన్‌స్పెక్టర్ ద్వారా మాత్రమే ఎల్‌సీ తీసుకోవాలన్నారు. అక్రమంగా విద్యుత్ వాడుకుంటున్న వారిపై కఠినచర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఏడీ కామేశ్వర్‌రావు, ఏఈ అమరేందర్ సింగ్, లైన్ ఇన్‌స్పెక్టర్లు ప్రసాద్, కురపయ్య,బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణప్రాంత అభివృద్ధిపై ముఖాముఖి

అమ్రాబాద్, మార్చి 20: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎన్ఐఆర్డీ), పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సార్లపల్లిలో గ్రామీణ ప్రాంత అభివృద్ధి గురించి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. వివిధ రాష్ట్రాల నుంచి 25మంది బృందంగా విచ్చేసి గ్రామీణ ప్రాంతాల్లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అన్నిరకాల పథకాలు, వాటిద్వారా జరిగిన అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో ఇంకా జరగాల్సిన అభివృద్ధి పనులు, వసతులపై నివేదికలు సిద్ధం చేసుకున్నారు. పంచాయతీరాజ్(పీఆర్) చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందాల్సిన సదుపాయాల గురించి ప్రజలకు తెలిపారు. అటవీ ఉత్పత్తులు, సంపద గురించి చెంచులకు వివరించారు. అదేవిధంగా గ్రామంలో ఓటు ప్రాధాన్యతను వివరించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌లాల్, గ్రామ ప్రత్యేకాధికారులు, పర్యటన బృందం, గ్రామప్రజలు పాల్గొన్నారు.

అమ్రాబాద్ సార్లపల్లి గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎన్ఐఆర్డీ బృందం

# అధికారులు సమన్వయంతో పనిచేయాలి

● ఎంపీపీ సామ మనోహర వెల్లడి

కల్వకుర్తి రూరల్, మార్చి 20 : గ్రామాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేకాధికారులు సమన్వయంతో పనిచేస్తూ చర్యలు తీసుకోవాలని ఎంపీపీ సామ మనోహర అన్నారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ధ్యాపగోపాల్ రెడ్డి సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా తగిన ఏర్పాటు చేయాలన్నారు. రెండు నెలలుగా పాలబిల్లులు పాడి రైతులకు అందకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పాలబిల్లులు అందేవిధంగా అధికారులు చొరవ చూపాలన్నారు. అలాగే విద్యుత్ సరఫరాలో ఎలాంటి అవాంతరాలు కలగకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం రైతుబంధు నగదు చాలా మంది రైతుల ఖాతాల్లో జమ చేసేవిధంగా అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను చర్చించి సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు శంకర్, రవీందర్‌రెడ్డి, ఎల్లమ్మ, నర్మద, కో ఆప్షన్ సభ్యుడు రుక్నొద్దీన్, ఎంపీడీవో వెంకట్రాములు, సీడీపీవో వెంకటమ్మ, ఎంఈవో బాసూనాయక్, ఏవో శ్రీలత, ట్రాన్స్‌కో ఏఈ శ్రీను, ఎంపీవో దేవేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సామ మనోహర

## గురుకులాల్లో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కల్వకుర్తి, మార్చి 20 : జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాలు, సంక్షేమ విద్యాలయాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 6,7,8,9 తరగతులలో మిగిలిపోయిన సీట్లభర్తీకి అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని గురుకులాల జిల్లా సమన్వయాధికారి దానం తెలిపారు. ఆసక్తిఉన్న విద్యార్థులు ఈ నెల 23వతేదీ వరకు tswreis వెబ్‌సైట్‌లో www.tswreis.ac.in లేదా TTWREIS వెబ్‌సైట్‌లో tgtwgurukulam.telangana.gov.in లో దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కేంద్రాల్లో ఏప్రిల్ 21 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## నేడు ఉచిత క్యాన్సర్ క్యాంప్

కల్వకుర్తి రూరల్, మార్చి 20 : పట్టణంలోని ప్రశాంతి సన్నిధి సత్యసాయిమందిర్‌లో నేడు మహిళలకు ఎంఎన్‌జే దవాఖాన ఆధ్వర్యంలో ఉచితంగా క్యాన్సర్ డిటెక్షన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. సత్యసాయి జయంతి సందర్భంగా నేడు ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## నిత్యాన్నదానానికి విరాళం

అచ్చంపేట రూరల్, మార్చి 20 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల టెన్త్1974 బ్యాచ్, ఇంటర్ 1976 బ్యాచ్ విద్యార్థులు ఉమా మహేశ్వరం ఆలయానికి బుధవారం రూ.25,116ను నిత్యాన్న దానానికి విరాళంగా అందజేశారని ఆలయ చైర్మన్ కందురు సుధాకర్ తెలిపారు. ఆలయ వద్ద పూర్వవిద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించి, స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారని తెలిపారు.

## ఈదమ్మ ఆలయానికి రూ.50 వేలు విరాళం

వెల్దండ, మార్చి 20 : మండలంలోని బైరాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఈదమ్మ ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజుయాదవ్ రూ.50వేలు నగదు విరాళం బుధవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం నాయకులు రాజుకు ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు

## టాస్క్ శిక్షణ తరగతులు ప్రారంభం

కొల్లాపూర్ రూరల్, మార్చి 20: తెలంగాణ అకాడమీ స్కిల్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో కొల్లాపూర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన శిక్షణ తరగతులను ప్రిన్సిపాల్ రామరాజుయాదవ్ ప్రారంభించారు. టాస్క్ కన్వీనర్ విద్యార్థులకు వచనాలు తెలియజేశారు. ఈ శిక్షణ తరగతులు బుధ, గురువారాల్లో కొనసాగుతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు కురుమయ్య, రమేశ్, స్వర్ణలత, శివుడు, స్వామి, జగన్నాథం, సోఫి పాష, కవిత, వసుంధర, మౌనిక, అనిత తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

ఆర్సీతండా వద్ద పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న ఆర్డీవో సురేశ్

తిమ్మాజిపేట, మార్చి 20: మండల కేంద్రంలోని పోలింగ్ కేంద్రాలను నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేశ్ బుధవారం పరిశీలించారు. ఉదయం కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఎన్నికల నిబంధనలు, కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఓటర్ల జాబితాలో తప్పులు సరిచేయాలని, పోలింగ్ కేంద్రాల్లో అన్నిరకాల వసతులు కల్పించాలని అన్నారు. అనంతరం మండలంలోని ఆవంచ, మరికల్, ఎదిరేపల్లి, మారేపల్లి, నేరళ్లపల్లి, బుద్దసముద్రం, ఆర్సీతండా, ఇప్పలపల్లి, గుమ్మకొండ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఆయన, అన్నిరకాల వసతులు పరిశీలించారు. పోలింగ్ సమయం నాటికి సౌకర్యాలు లేని కేంద్రాల్లో అన్నీ సమకూర్చుకోవాలన్నారు. ఆయన వెంట తాసీల్దార్ మోహన్, ఆర్ఐలు పవన్, రవి ఉన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

కోడేరు, మార్చి 20: ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలు అందించాలని డిప్యూటీ తాసీల్దార్ మారం జయలక్ష్మి అన్నారు. మండల కేంద్రం కోడేరులోని జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక, మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని బుధవారం పరిశీలించారు. ఇకపై మెనూ పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మామిడి తోటల పరిశీలన

మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యానవన అధికారి చక్రపాణి

కొల్లాపూర్ రూరల్, మార్చి 20: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి చక్రపాణి బుధవారం డివిజన్ పెద్దకొత్తపల్లి మండలంలోని పెద్దకార్పాముల, కోడేరు మండలం ఎత్తంలో మామిడి తోటలను పరిశీలించారు. ఎగుమతికి కావాల్సిన మెళకువలను తెలియజేశారు. మామిడి కాయలకు ఫ్రూట్ ప్రొటెక్షన్ కవర్లను అమర్చుకోవాలని, మధ్యవర్తి లేకుండా ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ద్వారా నేరుగా దేశీయంగా, విదేశాలకు ఎగుమతి చేయడం గురించి వివరించారు. వారివెంట డివిజన్ అధికారి లక్ష్మణ్, నాబార్డ్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, మహేశ్ ఉన్నారు.

## గంగారంలో ఎన్ఎస్ఎస్ శిబిరం

బిజినేపల్లి, మార్చి 20 : మండల పరిధిలోని గంగారంలో బుధవారం జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదో రోజున వ్యవసాయ కళాశాల ఎన్ఎస్ఎస్ వలంటీర్లు వాల్యూ ఎడిషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ సాధన మాట్లాడుతూ మన దగ్గర దొరికే పండ్ల నుంచి జ్యూస్‌ను ఏ విధంగా తయారు చేయాలి, జూస్ విలువ ఏ విధంగా పెరిగిందో రైతులకు వివరించారు.

## బెల్టు షాపులపై దాడి : ముగ్గురిపై కేసు

లింగాల, మార్చి 20: మండలంలోని అప్పాయిపల్లిలో బుధవారం ఎస్సై జగన్‌మోహన్ ఆధ్వర్యంలో బెల్టుషాపులపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన భానుప్రకాశ్ దుకాణంలో సోదాలు నిర్వహించగా, మద్యం లభించిందని, ఈ మేరకు స్వాధీనం చేసుకొని వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అనంతరం రాంపూర్‌లో శ్రీకాంత్, చంద్రశేఖర్ వ్యక్తుల దుకాణాలు, ఇండ్లలో సోదాలు నిర్వహించగా మద్యంబాటిళ్లు లభ్యమయ్యాయన్నారు.

## కేంద్రప్రభుత్వ విధానాలపై నిలదీయాలి

అచ్చంపేటరూరల్,మార్చి20: యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వ విధానాలపై యువత నిలదీయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు అన్నారు. మండలంలోని లింగోటంలో బుధవారం సమావేశం నిర్వహించి, ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు. ఈనెల 23న రాష్ట్ర వ్యాప్తంగా భగత్ సింగ్, సుఖ్‌దేవ్, రాజగురు వర్ధంతి వేడుకలు నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆంజనేయులు పాల్గొన్నారు.